

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట


# రైతురాజ్యం కెసిఆర్‌తోనే సాధ్యం..!

**కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని రైతు రుణామాఫీ పున: ప్రారంభం సందర్భంగా వ్యవసాయ మార్కెట్‌యార్డు లో రైతులతో కలిసి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి రైతు బాంధవుడు సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యేకు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, గతంలో రైతులకు సరైన కరెంటు, నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. కొంతమంది రైతులు గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి కూలీ పనులు చేసేవారు. మరికొంతమంది రైతులు పంటలు సరిగ్గా గిట్టుబాటు ధర రాక అప్పుల బాధలతో ఆత్మహత్యలను చేసుకునేవారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్లు మురళి నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, శ్రీను, దౌలు, మహేష్, నరహరిగౌడ్, కృష్ణ, సర్పంచ్‌లు వాసు, శివారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్లు, గద్వాల మండలపార్టీ అధ్యక్షుడు వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు..

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో వందలాది మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, యువకులు, క్యాంపు కార్యాలయంలో మండలంలోని కొల్లంపల్లి, కోటకొండ గ్రామాలకు చెందిన బిజెపి, బీఎస్పీ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీఅభివృద్ధి సంక్షేమపథకాలు చూసే పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో ముందంజలో ఉందని రాష్ట్రం సాధించిన బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని ఇతర పార్టీలకు తెలంగాణలో తావులేదని గమనించే పలు పార్టీల నేతలు వలసలు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే


# ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు తక్షణమే ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విఆర్ఎల ఉద్యోగాల భర్తీ కొరకు ఆయా ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీ పోస్టుల వివరాలు తక్షణమే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశం హాలులో అన్ని ప్రభుత్వశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విఆర్ఎలుగా పని చేసిన వారిని ఇతర ప్రభుత్వ శాఖలలో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాలు జారీ చేసినందున, ప్రతిశాఖ వారి పరిధిలో ఉన్న ఆఫీస్ సబార్డినేట్, స్వీపర్, వాచ్‌మెన్ పోస్టులకు సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ శాఖ లో ఎన్ని పోస్టులు మంజూరు అయ్యాయి.ఎంత మంది పని చేస్తున్నారు, ఇంకా ఎన్నిపోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రతిశాఖ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులందరు మీమీ శాఖలలో ఉన్న ఖాళీలను తెలుపుతూ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఉన్న సమాచారం ప్రకారం పూర్తి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, ఏఓ భద్రప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి:కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ చుట్టు ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు నోటిఫై చేసేందుకు కేంద్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన అటవీశాఖతో పాటు ఆర్అండ్‌బీ, నీటి పారుదల, వ్యవసాయ, మైనింగ్ పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎకోసెన్సిటివ్ ప్రతిపాదనలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ ఉద్యానవనాలు మరియు వన్య ప్రాణుల అభయారణ్యాల చుట్టూ ఉన్న సున్నితమైన మండలాల కోసం మార్గదర్శకాల ప్రకారం 10 కిలో మీటర్ల పరిధిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాల పూర్తి సమాచారంతో వచ్చేవారం నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎకోసెన్సిటివ్ జోన్ పరిధిలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో తప్పనిసరిగా అనుమతి పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ జాతీయ వన్యప్రాణుల బోర్డు 2020, నవంబర్ 4న నిర్వహించిన సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ వ్యూహం రూపొందించారన్నారు. పర్యావరణ సంరక్షణ చట్టం 1986 సెక్షన్ (3), పర్యావరణ రక్షణ నిబంధనలను అనుసరించి జాతీయ పార్కులు, వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలో 10 కిలో మీటర్ల పరిధిలోని భూభాగం ఎకోసెన్సిటివ్‌గా నోటిఫై చేసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, జాతీయ పార్కులు, వన్య ప్రాణుల అభయారణ్యం చుట్టు ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు డీఎఫ్ఓ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వచ్చే ఎకోసెన్సిటివ్ జోన్ మండలాలు గ్రామాల వివరాలను తెలుపుతూ మ్యాప్‌ను ప్రదర్శిస్తూ వివరించారు.

టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పులులు, వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన వివరించారు. నిషేధిత కార్యకలాపాలను వాణిజ్యం మైనింగ్ కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల గాలి నీరు నేల శబ్దం వంటి పరిశ్రమలు బహిర్గత విద్యుత్ తీగల ఏర్పాట్లు రోడ్ల విస్తరణ వంటివి నిషేధిత జాబితాలో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ ఉద్యానవన పద్దతుల వ్యవసాయ అనుబంధ రంగం కార్యకలాపాలను అనుమతించబడ్డాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ దామోదర్‌రావు, వ్యవసాయ శాఖ ఏడీ కనకరాజు, ఆర్అండ్‌బీ డీఈ నాగలక్ష్మి, మైనింగ్ నీటి పారుదల శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వెనుకబడిన కులాలకు ఆర్థిక చేయూత..!

**మద్యం షాపుల్లో ఎస్సీ, ఎస్టీ గౌడ్లకు రిజర్వేషన్**

**ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, గౌడ్లకు 14 షాపుల కేటాయింపు**

**లక్కీడిప్ తీసిన కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చేయూతనివ్వడంలో భాగంగా నిబంధనలప్రకారం జిల్లాలోని మద్యం షాపులలో ఎస్సీ, ఎస్టీ,గౌడ కులాలకు లక్కిడిప్ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో పై కులాలకు మద్యం షాపుల కేటాయింపుపై నిర్వహించిన లక్కిడిప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కమ్యూనిటీలకు కేటాయించిన షాపులతో పాటు, తక్కిన ఓపెన్ షాపులకు ఈనెల 21న సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుండి 18 వరకు మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. మద్యం షాపుల కేటాయింపులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 90 షాపులు ఉండగా,అందులో ఎస్సిలకు10,ఎస్టీలకు 3, గౌడ కులస్తులకు 14షాపులు కేటాయించడం జరిగిందని,తక్కిన అన్నిషాపులను ఓపెన్‌లో ఉంచి న ట్లు ఆయన వెల్లడించారు.

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమి షనర్ నుండి ఆమోద పొందిన వెంటనే అన్ని షాపుల లక్కిడ్రా గజిట్‌ను విడుదల చేయడం జరుగుతుం దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, సాంఘిక సంక్షేమ డిప్యూటి డైరెక్టర్ పాండు,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇందిర,నారాయణపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు.




లక్కిడిప్ తీస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

# మద్యం దుకాణాల రిజర్వేషన్ల కేటాయింపులు...

**-లక్కీ డిప్ ద్వారా ఎంపిక పూర్తి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ 86 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పిఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశాల్లో మద్యం దుకాణాల రిజర్వేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ లక్కీ డిప్ ద్వారా చేపట్టారు. గౌడ కులస్తులకు షాపు నెంబరు 15,29,39,35,42,36,12,40,62 నెంబర్లు 9 మద్యం దుకాణాలను గౌడ కులస్థులకు కేటాయించారు. ఎస్సీలకు కేటాయించిన షాప్ నెంబర్లు 1,8,58,30,54,49,27,10,21 నెంబర్లు గల 9 మద్యం దుకాణాలను షెడ్యూల్డ్ కులాలకు కేటాయించారు. ఎస్టీలకు అచ్చంపేట ఏజేన్సీ ప్రాంతంలోని 64,65,66,67 నెంబర్లు గల 4 మద్యం దుకాణాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 67 రిటైల్ మద్యం దుకాణాలకు గాను ఏజేన్సీ డివిజన్‌లో ఎస్టీలకు 4,ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 9 మద్యం దుకాణాలు కేటాయించామన్నారు.మిగతా 45 మద్యం దుకాణాలను జనరల్ కేటాగిరికి ఇవ్వనున్నట్లు కలెక్టర పి.ఉదయ్‌కుమార్ సూచించారు. మద్యంషాపుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపడుతారని, వ్యాపారులు, మద్యం దుకాణాల కేటాయింపుపై అవగాహన కలిగి ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పర్యవేక్షకులు రాంజీ, సహాయ ఎక్సైజ్ శాఖ అధికారి బి.సుధాకర్, సీఐలు ఏడుకొండలు, పరమేశ్వర్‌గౌడ్, ఎస్ఐ జగన్ తదితరులు ఉన్నారు.



లక్కీడ్రిప్ ద్వారా రిజర్వేషన్లు కేటాయిస్తున్న దృశ్యం

# మద్యం దుకాణాల రిజర్వేషన్ల కేటాయింపులు లక్కీడిప్ ద్వారా ఎంపిక పూర్తి..!

**వనపర్తి టౌన్ ,ఆగస్టు3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ 86 ఎక్సైజ్ పాలసీప్రకారం మద్యందుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ,గౌడకులస్తులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించి నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపా రు. గురువారం జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో మద్యం దుకాణాల రిజర్వేషన్ల ప్రక్రియను జిల్లా ఎక్సైజ్ శాఖ సంక్షేమ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ లక్కీ డిప్ ద్వారా చేపట్టారు. జిల్లాలోని మొత్తం 37 షాపుల్లో రిజర్వే షన్ ద్వారా 10 షాపులు కేటాయించి మిగిలిన 27 షాపులు జనరల్ కేటగిరీలో కేటాయించారు. గౌడ కులస్తులకు 4 షాపులు,నంబర్003,006, 024, 029 నంబర్లు గల మద్యం దుకాణాలను గౌడ్‌ల కులస్తులకు కేటాయించారు. ఎస్సీలకు 5 షాపులు కేటాయించిన షాప్ నంబర్లు 007, 008, 018, 026, 028 నంబర్లు గల 5 మద్యం దుకాణాలను షెడ్యూల్డ్ కులాలకు కేటాయించారు. ఎస్టీలకు 5 శా తం రిజర్వేషన్‌లో ఒకషాపును షాప్ నంబర్ 005 ను కేటాయించారు. వనపర్తి జిల్లాలో 37 రిటైల్ మద్యం దుకాణాలకు గాను ఎస్టీలకు 1, ఎస్సీలకు 5, గౌడ కులస్తులకు 4 మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. మిగతా 27 మద్యం దుకాణాల ను జనరల్ కేటగిరికి ఇవ్వనున్నట్లు కలెక్టర్ చెప్పా రు. మద్యం షాపుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపడుతారని, వ్యాపారులు మద్యం దుకాణాల కేటాయింపుపై అవగాహన కలిగి ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికా రి శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుశిత , ఎక్సైజ్ శాఖ ఇత ర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



లక్కీ డిప్ ద్వారా తీసిన నంబర్‌ను చూపిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# కల్వకుర్తి అభివృద్ధి జరగాలంటే సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చాలి...

**ప్రజాస్వామ్యంలో ఎవరైన సీట్లు అడుగుతారు...**

**-కసిరెడ్డికి టికెట్ ఇవ్వకపోతే అభ్యర్థిని ఓడిస్తాం...**

**-మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్...**

**కల్వకుర్తి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఎవరైన ఎమ్మెల్యే సీట్లు అడుగుతారని, కల్వకుర్తి అభివృద్ధి జరగాలంటే సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చాలని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా చేసిన నేను ఎవ్వరికి భయపడనని పేర్కొన్నారు. నన్ను ఎవరైన అవమానపరిస్తే గ్రూపులు కడుతామని పేర్కొంటూ కసిరెడ్డికి టికెట్ ఇవ్వకపోతే కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని అధిష్టానానికి మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా కల్వకుర్తి సస్యశ్యామలమైందనడంలో వాస్తవం లేదని, కేఎల్ఐ కొరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కష్ట పడ్డారన్నారు. కల్వకుర్తిని అభివృద్ధి చేయాలని సూచిస్తున్న కానీ వ్యక్తిగతంగా నేను ఎవరిని విమర్శించనన్నారు. కొంత మంది పత్రిక సమావేశాల్లో నాపై విమర్శలు గుప్పిస్తున్నారని, నేను స్థానికుడినని,ఇక్కడే పుట్టానని,నేను ఎవ్వరికి భయపడనన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయిని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ బీజేపీపార్టీల పని అయిపోయిందన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ఉచిత కరెంట్ సబ్సిడీ, రుణ మాఫీ,ప్రాజెక్టుల పూర్తి,లక్షల ఎకరాలకు నీళ్ల వస్తున్నాయని పేర్కొంటూ రైతులు సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆదాయం సంపద, పెరిగిందని సీఎంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

**కల్వకుర్తిలో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం...**

కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం త్వరలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందని, అసైండ్ భూములను పట్టాలుగా మార్చి రియల్ వ్యాపారం చేస్తున్నారన్నారు. కల్వకుర్తిలో అభివృద్ధి జరగడం లేదని గతంలోనే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కల్వకుర్తిలో త్వరలో బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. మేము చెప్పిన వారికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోతే అభ్యర్థికి ఓడిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, రామాంజనేయులు, శేఖర్ గౌడ్, దేరంగల రాము, శశిగౌడ్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

**మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో**

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి జూపల్లి

**-జూపల్లితో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల నేతల చేరిక**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పలువురు నేతలు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, వనపర్తి జిల్లాకు చెందిన మేఘా రెడ్డి, నాగర్‌కర్నూల్‌కు చెందిన కూచకుల్ల రాజేష్‌తో పాటు తదితరులు ఖర్గే సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఖర్గే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరే విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్ల సోనియా రుణం తీర్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామని జూపల్ల కృష్ణారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పీసీసీ ఇన్‌చార్జి మాణిక్యం ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లురవి, ఏఐసీసీ నాయకులు సంతప్ కుమార్‌రెడ్డి, వంశీచంద్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మల్లిఖార్జున ఖర్గేతో జూపల్లి కృష్ణారావు

# రైతు బాంధవుడికి జననీరాజనం..

**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు..**

**- మండల కేంద్రాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

**- రైతు రుణమాఫీపై సర్వత్రా హర్షం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఇచ్చిన మాట ప్రకారమే సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. 2018లో ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.లక్ష రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. గత నాలుగేండ్లుగా ప్రతిపక్షాలు సైతం ఈ విషయంపై నిరసనలు తెలుపుతుండడంతో బుధవారం క్యాబినేట్ మీటింగ్‌లో రుణమాఫీపై కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 19వేల కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేటి నుంచి ప్రక్రియ ప్రారంభం కానుండగా సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తి స్థాయిలో వందశాంతం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతు బంధు తరహాలో విడుతల వారీగా 100శాతం అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

**సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు..**

సీఎం కేసీఆర్ రైతురుణమాఫీ ప్రకటనపై పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అధిష్టానం పిలుపుమేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయిలో శ్రేణులకు పిలుపు నివ్వడంతో ఆయా మండల కేంద్రాల్లో పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పలుచోట్ల మిఠాయిలు పంచిపెట్టుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌కు మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



జడ్చర్లలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

# బీచుపల్లిలో పూజలు చేసిన సబ్ కలెక్టర్ సుబ్రహ్మణ్యం..

**ఇటిక్యాల,ఆగస్టు 03 ప్రభాతవార్త :** ఇటిక్యాల మండలంలో తహసిల్దార్‌గా పనిచేస్తూ 5 రోజుల క్రితం సబ్ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సుబ్రహ్మణ్యం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈసందర్భంగా అర్చకులు సందీప్‌చారి వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. నెట్టెంపాడు ప్రాజెక్టులో భూసేకరణ అధికారిగా నియామకం కాగా ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేసి గురువారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంతిగౌడ్ పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేసిన సబ్ కలెక్టర్ సుబ్రహ్మణ్యం

# ముఖ్యమంత్రి రైతు బాంధవుడు..

**కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన**

**ఢిల్లీ అధికార ప్రతినిధి మంద, మంత్రులు, ఎమ్మెల్యేలు**



ముఖ్యమంత్రి చాంబర్‌లో కలిసిన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద, మంత్రులు, ఎమ్మెల్యేలు

ఇటిక్యాల,ఆగస్టు 03 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుపక్షాన నిలిచి రైతు బాంధవుడిగా నిలిచారని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైపాల్‌యాద్, హర్షవర్ధన్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డిలు అసెంబ్లీలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో కలిసి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ రైతులకు తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేసినందుకు కెసిఆర్ ముందుకు రాగా అలాగే ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం. విఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రకటించడం గొప్ప సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోవడం చరిత్రలో నిలిచిపోవడం జరిగిందని అంతేకాక రైతుల రుణమాఫీ కోసం 19 వేల కోట్లను మాఫీ చేయడం రైతులను ఆదుకోవడం జరుగుతుందని రైతు రుణాలను మార్పు చేయడంతో రైతులు సంబరాలు చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయారు. రైతు రుణమాఫీని పూర్తిగా చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ రుణం, తెలంగాణ రైతన్నలు తీర్చుకోలేనిదని వారు కొనియాడారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసి అభినందనలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే



సీఎం కేసీఆర్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** వర్షకాల అసెంబ్లీ ప్రారంభ సమావేశంలో భాగంగా రైతు రుణమాఫీని ప్రకటించిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంత్రి వర్యులు సబితా ఇంద్రారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా మంత్రి వర్యులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్ నుంచి కందుకూర్ వరకు ప్రకటించిన మెట్రో రైలును కడ్తాల్ మండల కేంద్రానికి పొడిగించాలని ఎమ్మెల్యే కోరడంతో సీఎం కేసీఆర్ స్పందించి ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావును ఆదేశించడంతో మెట్రో మైనింగ్ డైరెక్టర ఎండీ.ఎన్‌వీఎస్ రెడ్డితో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన కడ్తాల్ మండల కేంద్రానికి మెట్రో ప్రతిపాదనలు పంపించాలని ఆదేశాలు జారీ చేయడమైందన్నారు. కల్వకుర్తిపై సీఎం కేసీఆర్ ఎనలేని ప్రేమ, అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేస్తున్నందుకు కల్వకుర్తి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రుణమాఫీ పట్ల హర్షం



రైతు సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**ధరూర్, ఆగస్టు 03 ప్రభాతవార్త:** గట్టు మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు రుణమాఫీ చేయడంతో కెసిఆర్ చిత్రపటానికి ఆలూరు గ్రామ శివారులో పంట పొలాల్లో వరినారు వేస్తున్న పొలంలో రైతు కూలీలతో కలిసి క్షీరాభిషేకం ఎంపిపి విజయ్‌కుమార్, ఆలూరు సర్పంచ్ మల్లమ్మ, ఆలూరు ఎంపిటిసి ఆనంద్‌గౌడ్, ఆలూరు గ్రామ రైతులు, కూలీలు, కార్యకర్తలు రైతునురాజు చేసేమహరాజు కెసిఆర్ అన్నారు. కార్యక్రమంలో గట్టు మండల ఎంపిపి విజయ్‌కుమార్, ఆలూరు సర్పంచ్ మల్లమ్మ, ఎంపిటిసి ఆనంద్‌గౌడ్, సర్పంచ్ మల్లమ్మ, తమ్ముడు మేస్త్రి తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప, మహేష్‌గౌడ్, ఆనంద్, శివన్న, కుమ్మరి రాముడు, బుడ్డన్న, గోపి, కాశీం, బాలునాయక్, బాన్యనాయక్, రైతులు, కూలీలు, బిఆర్ఎస్ తెరాస నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న లక్ష్మికాంత్‌రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** లంకల గ్రామంలో గత ఐదేళ్ల క్రితం జరిగిన హిటాచి దగ్ధం కేసులో దళిత సోదరులు 8 మంది బాధితులకు ఆర్థిక సహాయం చేశారు. గ్రామానికి చెందిన బాధితులు గత ఐదేళ్ల నుంచి కోర్టుచుట్టు తిరిగి ఎంతో నష్టపోయారు. కాగా గతనెల 26న కోర్టు కేసు కొట్టివేయడం జరిగింది. పిఎసిఎస్ మాజీ చైర్మన్ లక్ష్మికార్‌రెడ్డి దగ్గర బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి ఇబ్బందిని గుర్తించిన తక్షణమే స్పందించి కోర్టు ఖర్చుల నిమిత్తం రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీలన్‌గౌడ్, అజిత్ సింహారెడ్డి, విజయకుమార్, రామన్‌గౌడ్, జనార్ధన్, శంకర్ పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

**వనపర్తి వైద్య విభాగం, ఆగస్టు3, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని, భోజనానికి ముందు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలని స్కూల్ పిల్లలు వారానికి ఒక్కసారైనా చేతి గోళ్లను కత్తిరించుకోవాలని తెలిపారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారిస్తు, పోషకాహారం వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ పరిమళ, కౌన్సిలర్లు సత్యంసాగర్, నక్కరాములు, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, జైమధు, సాయిరెడ్డి, అశోక్, చంద్రయ్య, మహేష్, తిరుపతయ్య, ఏఎన్ఎం చంద్రమ్మమ్మ, ఆశా కార్యకర్త శ్రీదేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

**మాగనూరు, ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండలంలోని వర్క్మూరు నుండి మాగనూరు పరిధిలో వివిధ ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక రీచ్‌ల నుంచి వస్తున్న ఇసుక టిప్పర్లను మాగనూరు గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. వర్క్మూరు నుండి మాగనూరు వరకు రోడ్డు గుంతల మయంగా మారిందని చాలాందివాహనచోదకులు ప్రతిరోజు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని దుమ్ము, ధూళి పడుతూ పంట పొలాలు నాశనం అవుతున్నాయని అదేవిధంగా ఇసుక టిప్పర్లు డ్రైవర్లు అధిక వేగంతో నడపం ప్రమాదకరంగా ఉందని ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా కూడా పట్టించుకోవడం లేదని కనీసం ఇకనైనా అధికారులు ఈ విషయమై స్పందిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానిస్టేబుళ్లు కృష్ణ ప్రసాద్, రాజశేఖర్, ఎఎస్సై మన్నన్ కల్పించుకుని వివాదాన్ని సద్దుమణిగించారు.



ఇసుక టిప్పర్లను అడుకుంటున్న గ్రామస్తులు

# రైతుల పాలిట దేవుడుగా నిలిచిన సిఎంకేసీఆర్

### - ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి




సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత, ఆగస్టు3, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతుల రుణాలను మాఫీ చేసి రైతుల పాలిట దేవుడుగా నిలిచారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు రుణాలు మాఫీ చేసిన సందర్భంగా గురువారం అమరచింత మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనే లక్ష్యంతో రైతులకు రుణమాఫీ చేశారని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో రెవెన్యూలో పని చేస్తున్న వీఆర్ఏలను, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి వారి కుటుంబాలలో వెలుగులు నింపి చరిత్ర సృష్టించిన ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండవర్గాలకు సమన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, జడ్పీటీసీ మార్క సరోజ, మాజీ జడ్పీటీసీ హెచ్‌పీ రాజేందర్ సింగ్, టీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, చుక్క ఆశిరెడ్డి, కేజీ జై సింహారెడ్డి, రామ్మోహన్ శెట్టి, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ శివ యాదవ్, బి.రాజు, సుధాకర్, చిన్న బాలరాజు, కమలాకర్ గౌడ్, తోకలి రమేష్, వీరితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, కండ్ల కలకపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ



మాట్లాడుతున్న జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌జీ హెచ్‌డబ్ల్యూఓలను ఆదేశించారు. గురువారం ఐడీఓసీలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లాలోని బీసీ వెల్ఫేర్ వసతి గృహాల హెచ్‌డబ్ల్యూలతోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడతూ వసతి గృహ పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వంట శాల, సామాగ్రి భద్రపరిచే గదులను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. వసతి గృహ విద్యార్థులు ఎవరైన కండ్ల కలకతో బాధపడుతుంటే ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కండ్ల కలక ఇతర విద్యార్థులకు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని కండ్ల కలకతో బాధపడుతున్న విద్యార్థులకు సరైన వైద్య చికిత్సలు అందజేసి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వైద్య పరంగా నిరంతరం పర్యవేక్షిస్తూ మందులు అందించాలని సూచించారు. వసతి గృహాల హెచ్‌డబ్ల్యూఓలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలి




మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు03 ప్రభాతవార్త:** అచల భారతీయ విద్యార్థి పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఎన్నో సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిందనుకుంటే నిర్మాణానికి పరిమితమై విద్యార్థులకు అందుబాటులోకి రాని పరిస్థితి నూతన భవన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకుండా పబ్బం గడుపుతున్న పరిస్థితి గద్వాల జిల్లాలో కనిపిస్తుందన్నారు. ఇంటర్ ప్రభుత్వ మహిళా కళాశాల నూత భవనాన్ని మహిళా విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామనిఅనేక సందర్భాలలో అధికారులు చెప్పుకొచ్చిన ఇప్పటి వరకు ప్రారంభం చేయకుండా మహిళా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి అధికారులకు కనబడడం లేదా అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు, ల్యాబ్ పరికరాలు, పుస్తకాలను వెంటనే ఏర్పాటు చేసి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎబివిపి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సురేష్, నరేష్, వంశి, తేజ, వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.

# మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి

### ● ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప



సమావేశంలో మాట్లాడుతున్న దేవర మల్లప్ప

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ట్రేడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వివిధ మండలాలకు చెందిన కురువ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కురువ సంఘం నాయకులు ఉన్నామని అన్ని జిల్లాలలో మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లను రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం కొరకు ప్రత్యేక జిఓ ఉంది అని కానీ మన జిల్లాలో ఉన్న మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. అన్ని మండలాల నుండి ఇంత పెద్ద ఎత్తున కురువ సంఘం నాయకులు రావడం చాలా సంతోషకరమని వారి హక్కుల కోసం నిరంతరం రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడతానని త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసి ఎస్సీ సర్టిఫికెట్లను విడుదల చేసే విధంగా ప్రయత్నిస్తానని తప్పకుండా పని అయ్యేంత వరకు వదిలిపెట్టే ప్రసక్త లేదని అన్నారు. కురువ సంఘం సభ్యులు కొందరు డిడిలు కట్టి ఇప్పటివరకు తమకు రెండోవిడత గొర్రెల పంపిణీ ప్రారంభించలేదని అన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లింగం వెంకటయ్య, సత్యం, బాలరాజు, రమేష్, గజలప్ప, కుర్ల లింప్ప, గోవర్ధన్ శ్రీను పాల్గొన్నారు.

## సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందిద్దాం!

### -ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు03 ప్రభాతవార్త:** అనాధిగా వస్తున్న సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందిద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం పల్గుతాండలో గురువారం తీజ్ పండుగకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజనులు రాఘవేందర్‌రెడ్డి తలపై మొలకల బుట్టను పెట్టి శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సాంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉత్సవాలను శాంతియుతంగానిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వరప్రసాద రెడ్డి, రమేష్‌నాయక్, గ్రామ సర్పంచ్ బక్యనాయక్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్‌ను సన్మానించి మహిళా సంఘం సభ్యులు



**వనపర్తి టౌన్, ఆగస్టు3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌ను బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించారు. గురువారం వనపర్తి మహిళా సంఘం నేతలు వాకిటి శ్రీధర్ స్వగృహంలో ఆయనను కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా, ప్రతి పథకం బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, మంజు, కల్పన, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం..!

**వెల్దండ, ఆగస్టు 03 ప్రభాతవార్త:** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఉబ్బలగట్టుతాండ సర్పంచ్ బుజ్జి సజ్యానాయక్ అన్నారు. వెల్దండ మండలం ఉబ్బలగట్టుతాండలో సర్పంచ్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో పచ్చదనం వెల్లువిరుస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ మేటి శ్రీనివాస్, అమర్‌సింగ్, గ్రామస్తులు దితరులు ఉన్నారు.

## చిప్పలతో అంబేద్కర్‌కు స్వీపర్ల మొర


### - జీతం పెంచాలని వినూత్న నిరసన



చిప్పలతో నిరసన వ్యక్తం చేస్తున్న స్వీపర్లు

**వనపర్తి టౌన్, ఆగస్టు3, ప్రభాతవార్త:** జీతం పెంచాలని జిల్లా స్వీపర్లు చిప్పలతో అంబేద్కర్‌కు మొరపెట్టుకుని వినూత్న నిరసన తెలిపారు. నెలకు రూ.1623 వేతనం సిగ్గు చేటు అని, రూ.27వేలకు పెంచే బుద్ధిని ప్రభుత్వానికి ప్రసాదించాలని వారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వేడుకున్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి స్వీపర్లు చిప్పలు పట్టుకొని బిక్షాటన చేస్తు ఆర్టీసీ డిపో రాజీవ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి మోష, సీపీఐ పట్టణ కార్యదర్శిరమేష్ మాట్లాడారు. స్వీపర్ల ఆందోళన చెవిటివాడి ముందు శంఖం ఊడిన చందంగా ఉందని వారు విమర్శించారు. కిలో టమాట ధర రూ.200 లకు పెరిగిందని, 1623 జీతానికి 8కిలోల టమాట వస్తుందని ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో జీతం రూ.27వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. డిమాండ్ పరిష్కరించేదాకా ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శోభరాణి, ప్రధానకార్యదర్శి ఖాజా పాషా, నాయకులు ఖయ్యూం, జ్యోతి, సాయమ్మ, కురుమయ్య, బాలపీరు, వెంకటయ్య, అక్కమ్మ, భీమ్లా నాయక్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వెల్దండ, ఆగస్టు 03 ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహరంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో 2వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతి, వైద్యురాలు స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవతులు తదితరులు ఉన్నారు.

## సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఆగస్టు 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించి, బ్యాంకు రుణం పొందిన రైతులకు లక్ష రూపాయలలోపు ఉన్న రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో గురువారం మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు అన్ని గ్రామాల్లో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో రైతు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మద్దతుగా నినాదాలు చేస్తూ కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అదేవిధంగా మండలంలోని సూర్యతండాలో మండల సర్పంచ్‌ల సంగం అధ్యక్షుడు, సూర్యతండా సర్పంచ్ బాలునాయక్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు చేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేం చేశారు. ఈ సంబరాల్లో అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్, ఉప్పునుంతల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మెడమోని శ్రీనివాసులు, గణేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం


**వెల్దండ, ఆగస్టు 03 ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు పంట రుణమాఫీ చేస్తున్నందుకే వెల్దండ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ పంట రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు విడతల వారిగా రుణమాఫీ ప్రకటించడంతో రైతుల్లో ఆత్మస్థైర్యం నిండిదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులుభాస్కర్‌రావు, కాస్యారపు వెంకటయ్య, ఆనంద్‌రెడ్డి, నర్సింహ్మా ముదిరాజ్, నర్సింహ్మా, రంగయ్య, వెంకటేష్, జంగయ్య, జగదీశ్వర్, బాల్‌రాజు, సమీర్ అహ్మెద్ షేక్, సామేల్, శ్రీను ఉన్నారు.



**మక్తల్, ఆగస్టు 03 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో రైతు రుణమాఫీ పున: ప్రారంభం సందర్భంగా పట్టణ భారసా పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఇప్పటివరకు 50 వేల రూపాయలు రైతుల రుణమాఫీని పూర్తి చేశామని నేటినుంచి పున: ప్రారంభించి 19 వేల కోట్ల రూపాయలతో రైతుబంధు తరహాలని దశలవారిగా సెప్టెంబర్ రెండో వారం వరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీని పూర్తి చేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును, సీఎం కెసిఆర్ ఆదేశించారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**భూత్పూర్, ఆగస్టు 03 ప్రభాతవార్త:** రైతులకు తెలంగాణ సీఎం కెసిఆర్ రూ. లక్ష రుణమాఫీని ప్రకటించినందున ఊరూరా రైతులు సంబరాలు నిర్వహిస్తున్నారు. భూత్పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం సిఎం కెసిఆర్ నిలువెత్తు చిత్రపటాలకు రైతులు, లబ్దిదారులు, అభిమానులు క్షీరాభిషేకం నిర్వహించారు. కొందరు రైతులు తమ పంట పొలాల్లో సీఎం కెసిఆర్ జిందాబాద్ అంటు ఫ్లెక్సీలను రూపొందించి ప్రదర్శించడం కనిపించింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముఖ్యంగా రైతులు క్షీరాభిషేకం నిర్వహించారు.

**ఊర్కొండ, ఆగస్టు 03 ప్రభాతవార్త:** రుణమాఫీ రైతులకు వరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గిరినాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడం పట్ల గురువారం మండల కేంద్రంలోని జడ్చర్ల-దేవరకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరిక సమార్, మండల పార్టీ అధ్యక్షులు వీరారెడ్డిల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరినాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు బంధు, రైతు భీమా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. సీఎం కసీఆర్ రైతులసంక్షేమాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్‌గుప్త, కోఆప్షన్ సభ్యులు కలీంపాషా, మాజీ సర్పంచ్‌లు మేకల శ్రీనివాసులు, కృష్ణగౌడ్, నాయకులు అమరేష్‌రెడ్డి, చంద్రకాంత్, శ్రీశైలం, కొమ్ము శ్రీను, నరేష్; అక్బర్, రాజేష్, రైతు సంఘం నాయకులు రహెమాన్ తదితరులు ఉన్నారు.



**కల్వకుర్తి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమా భివృద్ధికి కృషి చేస్తుందని కల్వకుర్తి మండల వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్ పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగలు మాట్లాడుతూ రుణ మాఫీ రైతులకు వరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతం ఏడారిగా ఉండేదని, సీఎం కేసీఆర్ సారథ్యంలో సాగు, తాగు నీటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం సస్యశ్యామలమై రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. అనంతరం మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన శంకర్‌కు మంజూరైన రూ.32వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బన్నె శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, సైదులు గౌడ్, గౌడసంఘం పట్టణఅధ్యక్షులు కార్వంగ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వట్టెపు కిశోర్, నాయకులు కొప్పుల నాగేష్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ఉట్కూర్, ఆగస్టు 03 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉట్కూర్ మండల కేంద్రంలోని నిడుగుర్తి ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. స్థానిక ఎఎన్ఎం మంజుల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుత వర్షాకాలంలో సాధారణంగా సంభవించే సీజనల్ వ్యాధులతో పాటు నట్టల నివారణపై జాగ్రత్తలు పాటించలని, విద్యార్థులు, పాఠశాలలో, ఇంటి పరిసరాల్లో మట్టిలో ఆడ్డుకోవడం, అపరిశుభ్రమైన వస్తువులు ముట్టుకోవడం, భోజనం చేసేటప్పుడు చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవడం వంటి కారణాల వలన ఈ నట్టలు సంభవిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఎఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్తలు సబెరబేగం, మంజుల పాల్గొన్నారు.

## జూరాలకు తగ్గినవరద

**▶▶ 5 గేట్ల ద్వారా దిగువకు నీటి విడదల**



జూరాల 5 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**ధరూర్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. 85 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసిలు కాగా ప్రస్తుతం 8,396 టీఎంసిల నీరు నిల్వ ఉంది. 5 గేట్ల ద్వారా 20,196 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పంపుద్వారా 1500 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు. అలాగే భీమా లిఫ్ట్ వన్‌ద్వారా 1300 క్యూసెక్కులు,భీమా లిఫ్ట్ 2 ద్వారా 750 క్యూసెక్కుల నీరు ఎడమ కాలువ ద్వారా 730 క్యూసెక్కుల నీటిని క్యూసెక్కులు, పవర్ హౌస్‌ద్వారా 40,720 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ 315 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. టోటల్ అవుట్‌లో 64,987 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## నులిపురుగుల నుండి రక్షణ పొందాలి



ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి

**లింగాల,ఆగస్టు 03 ప్రభాతవార్త:** ఆల్బెండజోల్ మాత్రలు తీసుకుని నులిపురుగుల నుండి రక్షణ పొందాలని వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. గురువారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ శరీరంలోని పేగుల్లో చేరిన నులిపురుగులకు ఆల్బెండజోల్ మాత్రలతో నయం చేయవచ్చని అన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, నీరసం, కడుపునొప్పి, కలగడమే కాకుండా విద్యార్థుల చదువులో వెనుకబడిపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటమ్మ, ఎఎన్‌ఎం,ఆశ కార్యకర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాగిపిండి, బెల్లం పంపిణీ చేసిన ఎంఈఓ



**మల్దకల్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాగిజావకు సంబంధించిన రాగి పిండి, బెల్లంను గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ కొండా రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థికి 10 గ్రాముల రాగిపిండి, 10 గ్రాముల బెల్లం కలిపిన 250 ఎంఎల్ రాగి జావాను వారంలో 3 రోజులు పంపిణీ చేయాలని మండల విద్యాధికారి కొండారెడ్డి ఆదేశించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానియేల్, వెంకటరాములు, సుందర్‌రాజు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకుడికి డాక్టరేట్



డాక్టరేట్ పొందిన బొల్లిగొర్ల పాపయ్య

**కల్వకుర్తి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న బొల్లిగొర్ల పాపయ్యకు బుధవారం డాక్టరేట్ పట్టా లభించింది. డాక్టర్ ఉమాకాంత్ ఎస్.పాటిల్ మార్గ నిర్దేశంలో బొల్లిగొర్ల పాపయ్య దయాస్పొరిక్ ఎలిమెంట్స్ ఇన్‌పోస్టు కొలొని యల్ ఇండియన్ ఇంగ్లీష్ అనే పరిశోధన చేయడంతో రాజస్థాన్ రాష్ట్రంలోని సన్‌రైజ్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేసినట్లు గురువారం కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన బొల్లిగొర్ల పాపయ్యను కళాశాల వైస్ ప్రిన్సి పాల్ సైదులుతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## డీటీఓ కార్యాలయానికి కంప్యూటర్ సామాగ్రి అందజేత



డీటీఓ ఎర్రిస్వామికి కంప్యూటర్స్ అందిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు03 ప్రభాతవార్త:** ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరంలో భాగంగా స్లాట్ బుకింగ్ కోసం అదనంగా కంప్యూటర్స్ కావడంతో... ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సూచన మేరకు గురువారం మల్కాపూర్ గేటు సమీపంలోని డీటీఓ కార్యాలయానికి ఎంజెఆర్ ట్రస్ట్ డైరెక్టర్ జక్కరఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్‌లు కంప్యూటర్స్, వెబ్ కెమెరాలు, డిజిటల్ సిగ్నేచర్ ప్యాడ్స్, ప్రింటర్స్‌ను డీటీఓ ఎర్రిస్వామికి అందించారు. డ్రైవింగ్ లైసెన్స్‌కు ధరఖాస్తు చేసుకున్న వారందరికి త్వరలో స్లాట్ బుకింగ్‌లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, డీటీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్ఐగా ఉద్యోగం సాధించిన గౌడ బిడ్డను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

**కల్వకుర్తి, ఆగస్టు 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన అంజయ్యగౌడ్ ఈశ్వరమ్మల కుమార్తె మానస ఎస్ఐగా ఉద్యోగం పొందిన సందర్భంగా తాలూకా గౌడ యువజన సంఘం మరియు తలకొండపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి నివాసంలో మానసను శాలువాలు, పూలదండలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి, మండలానికి, కల్వకుర్తి నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు అమ్మాయితల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తాలూకా యువజనసంఘం అధ్యక్షులు కార్వంగ రుక్కుల్‌గౌడ్, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కార్వంగ ఆనంద్‌గౌడ్, తాలూకా కోశాధికారి రవిగౌడ్, తాలూకా ఉపాధ్యక్షులు రవి ఉన్నారు.



# మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన మేఘారెడ్డి

**- నియోజకవర్గంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న మేఘారెడ్డి అనుచరులు**

**వనపర్తి టౌన్,ఆగస్టు3,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి గురువారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆలిండియా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వరంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత మార్చి నెలలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బయటికి వచ్చిన మేఘారెడ్డి అనుచరులు సొంతంగా నియోజకవర్గంలో పర్యటించి కార్యకర్తలు, అభిమానుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొల్లాపూర్ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లోకాంగ్రెస్‌భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో చేరికలు గత రెండుపర్యాయాలు వాయిదా పడ్డాయి.ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఢిల్లీలోనే మొదటగా కాంగ్రెస్‌లో చేరి ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పని చేయాలని నిర్ణయించుకున్న నాయకులు హుటాహుటినా బుధవారం ఢిల్లీకి బయలుదేరి గురువారం ఏఐసీసీ కార్యాలయంలో అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదిలా ఉండగా కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బహిరంగ సభకు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ లేదా మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించి కాంగ్రెస్ జవసత్వాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అటు జూపల్లి, ఇటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో పాటు మేఘారెడ్డి ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. వనపర్తి నియోజకవర్గానికి వస్తే మేఘారెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతు వస్తున్నారు.మేఘారెడ్డి కాంగ్రెస్‌లో చేరడంపై హర్షం వ్యక్తం చేస్తు గురువారం వనపర్తి నియోజకవర్గంలోనిదాదాపు అన్ని మండలాల్లో మేఘారెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు మేఘారెడ్డి,చిన్నారెడ్డిల నాయకత్వం వర్ధిల్లాలనిపెద్ద ఎత్తున నినాదాలుచేశారు.ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలో మేఘారెడ్డితో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు కూచకుళ్ల రాజేష్, కోడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.



మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మేఘారెడ్డి



బాణసంచా కాల్చుతున్న మేఘారెడ్డి వర్గీయులు

# అట్టహాసంగా ప్రారంభమైన బికెఆర్ ఫౌండేషన్

- **వేలాదిగా తరలివచ్చిన మహిళాలోకం**
- **మిషన్లను పంపిణీ చేసిన ఫౌండేషన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 03 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో బికెఆర్ ఫౌండేషన్‌ను ప్రముఖ వ్యాపారవేత్త సంఘం మండ గవినోళ్ల బాలకృష్ణారెడ్డి తన నియోజకవర్గ కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభించారు. వారి సతీమణి జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా మొట్టమొదటిగా ప్రారంభం రోజునే వెయ్యి మంది మహిళలకు గ్రామ గ్రామాల్లో పేదవారికి కుట్టు మిషన్లను అందించడం జరిగిందని అన్నారు. కుట్టు మిషన్ల కొరకు దాదాపు వేలాది మంది మహిళలు తరలివచ్చారు. ఈసందర్భంగా పలువురు సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఒకగొప్ప మానవత్వవాది మనసున్న నేత బాలకృష్ణారెడ్డి స్వతహాగా ఒక ఫౌండేషన్ స్థాపించి ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచికమని అన్నారు. అనంతరం ఫౌండేషన్ అధినేత మాట్లాడుతూ ఎక్కడో ఉన్న హైదరాబాద్‌లో ఒక రియల్ ఎస్టేట్ రంగాన్ని స్థాపించుకుని దాదాపు 35 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని అయినా తనకు ఎక్కడో ఒకలోటు కనబడ్డదని గ్రామస్థాయిలో ఉండే ప్రతి ఒక్కరికి విద్య,వైద్యాన్ని అందించడం కోసం కృషి చేస్తానని అదేవిధంగా సమస్య ఏది వచ్చినా తనకు చేతనైనంతవరకు తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించేందుకు ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లింగారెడ్డి, అమర్‌దీక్షిత్, గవినోలగోపాల్‌రెడ్డి,బాలచందర్‌రెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, హనుమంతు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



మాట్లాడుతున్న ఫౌండేషన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారెడ్డి



హాజరైన మహిళలు



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు03 ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా, ఏ సీఎం చేయని విధంగా రైతాంగ అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, నేడు రైతులకు రుణమాఫీ కోసం కార్యాచరణ రూపొందించడం పట్ల ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున డీసీసీబీ డైరెక్టర జక్కరఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్‌ల ఆధ్వర్యంలోసంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమంలో తిరుగులేదన్నారు. కోరనా వంటి విపత్కర పరిస్థితులు, ఎఫ్ఆర్బీఎం పరిమితులు, నోట్ల రద్దు, జీఎస్టీ వంటి కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆదాయం పడిపోయిన తెలంగాణలో రైతుల కోసంనిరంతరాయంగా కృషి చేస్తున్నారని, రూ.19వేల కోట్ల భారాన్ని భర్తిస్తూ తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయం విప్లవాత్మకమన్నారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం పంట పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి రూ.10వేల చొప్పున రైతుబంధు అందజేయడమే కాకుండా రూ.5లక్షల రైతు భీమా, నిరంతరాయ నాణ్యమైన ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన విత్తనాలు,ఎరువులతో పాటు వ్యవసాయానికి ముఖ్య అవసరమైన సాగునీరు అందుబాటులోకి తెచ్చి రాష్ట్రాన్ని వ్యవసాయ వనరుగా,ధాన్యాగారంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతుకు ముందు జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ భారీ కటౌట్‌తో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# వరద బాధితులకు అండగా సీపీఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ

**- అంచనాతో సంబంధం లేకుండా కేంద్రం ఆదుకోవాలి : సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి**

**వీపనగండ్ల,ఆగస్టు3,ప్రభాతవార్త:** సీపీఎం గోపాల్‌దిన్నె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో 9 జిల్లాలు వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గోపాల్‌దిన్నె గ్రామంలో విరాళాలు సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని 7, 8 జిల్లాల్లో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న , సోయా లాంటి పంటలే కాకుండా కూరగాయ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసేందుకు కొంత సమయం పడుతుందని, దాంతో సంబంధం లేకుండా జాతీయ విపత్తు నిధుల నుండి వెంటనేఆదుకోవాలని కోరారు.పంటనష్టం కింద ఎకరాకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.40 వేలు, చనిపోయిన వారికి రూ.25 లక్షలు చొప్పునపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలతో పాటు ప్రజలు రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా వరద బాధితులకు సహాయ సహకారాలు అందించడం కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి నాయకులు వెంకటయ్య, భాస్కర్, అబ్దుల్లా, చంద్రయ్య,రాముదు తదితరులు పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**మిడ్జిల్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మిడ్జిల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి సుదర్శన్ పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, జడ్పీటిసి శశిరేఖ బాలు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. వైద్యాధికారి భానుప్రియ, డా.సునిల్,సర్పంచ్ రాధిక వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం రవికుమార్, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య, ఆశావర్కర్లు గోపాల్, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి

**మిడ్జిల్,ఆగస్టు 03 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో ఈదుల తండాలో నూతన గ్రామ పంచాయతీ భవనం గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సుదర్శన్, జడ్పీటిసి రేఖ బాలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో తండాల అభివృద్ధి చెందాయని వారన్నారు. ఈదులబాయి తండాకు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో 20 లక్షల బడ్జెట్‌తో భూమిపూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుబంధు, రైతుభీమా, రైతు రుణమాఫీ మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాండుయాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు బద్రినాథ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, చంద్రనాయక్ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతన్నలకు రుణమాఫీ హర్షణీయం

**బాలానగర్,ఆగస్టు 03 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, పక్కా చేతల ప్రభుత్వమని నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణంతో పాటు తండాలకు అనుసందానం చేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నారని మొదంపల్లి, చిన్నరేవల్లి,తిరుమలగిరి, నాయకులు తెలిపారు గురువారం ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా బాలానగర్ మండలంలోని మొదంపల్లి, చిన్నరేవల్లి, తిరుమలగిరి, పెద్ద రేవల్లి తదితర గ్రామాలలో ప్రభుత్వం మౌలికవసతులకుఅధిక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అంతేకాకుండా ఇచ్చిన హామీల మేరకు దశల వారిగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నారని వెల్లడించారు.ప్రతిపక్ష నాయకులు వాస్తవాలను గ్రహించలేని స్థితిలో ఉన్నారని, ఇవన్ని కంటికి కనబడడం లేదా అని ప్రశ్నించారు.పనిచేసే నాయకులను ప్రభుత్వాలను మెచ్చుకోవాల్సింది పోయి సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లి బిటి రోడ్డు అయితేనేమి, మొదంపల్లి, చిన్నరేవల్లి, మైసమ్మగడ్డ బిటి రోడ్డు పనులు పూర్తి కావడం అభివృద్ధి పనులకు నిదర్శనం కాదా అని అన్నారు. పనిచేసే ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రజలు తమమద్దతును తెలపాల్సినఅవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సమావేశంలో నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రామస్వామి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ వెంకట్‌రాములుగౌడ్, మాజీ సర్పంచ్‌శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ సూదిని శివానందరెడ్డి, రవియాదవ్, కిషన్‌నాయక్ ఉన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిసిసిహెచ్

**ఉప్పునుంతల,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. రమేష్ చంద్ర గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. పూర్తికాగానే ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని అప్పుడు అన్ని హంగులతో వైద్య సేవలు మెరుగైనసేవలు అందించడానికి వీలుంటుందని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రాథమి ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రిలో ప్రసవాలసంఖ్య పెంచాలని, వార్డులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆసుపత్రికి సరఫరా అవుతున్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వైద్య సిబంది సమయపాలన పాటించాలని సీజనల్ వ్యాదుల బారిన పడకుడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ సమయంలో ఫార్మాసిస్టు శ్రీనివాసులు, స్టాఫ్ నర్సు ఉపతి, హోమియోపతి సిబ్బంది నజీర్ ఉన్నారు.

# ఘనంగా తెలుగు శాఖ స్నాతకోత్తర వీడ్కోలు

- సమయాన్ని వృథా చేయకుండా ఉన్నతస్థాయికి ఎదగాలి
- మాకంటే ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉంటే మాకు ఇచ్చే గురుదక్షిణం అదే..
- ఏది మరిచినా మాతృభాషను మరువకూడదు
- ఓఎస్‌డి మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఓఎస్‌డి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 03 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వ విద్యాలయంలో ద్వితీయ సంవత్సర వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ద్వితీయసంవత్సర విద్యార్థులకు కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ మొదటిసారిగా ప్రారంభం కావడంతో ఈఇబ్బందులు తలెత్తాయన్నారు. ప్రస్తుతం ఉన్న మొదటి సంవత్సర విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అలాగే ద్వితీయ సంవత్సర విద్యార్థులు నెట్, జెఆర్ఎఫ్ అర్హత సాధించి మంచి ఉద్యోగాన్ని సాధించాలన్నారు. అలాగే మొబైల్ తక్కువగా ఉపయోగించి ఎక్కువగా స్నేహితులతో, పుస్తకాల ద్వారా అధిక సమాచారాన్ని సేకరించి ప్రస్తుతం ఉన్న మొదటి సంవత్సర విద్యార్థులతో ఎల్లప్పుడు అనుంధాన్ని ఏర్పరచుకుని ఉండాలన్నారు. అదేవిధంగా పియు పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ మాతృభాష విశ్వవిద్యాలయంలో గతంలో లేనందు వలన చిన్నలోటు ఉండేదన్నారు. ప్రస్తుతం తెలుగు శాఖ విభాగపు అధిపత మన్నెమోని కృష్ణయ్య సహకారంతో విశ్వవిద్యాలయంలో కూడా ఈశాఖ ఏర్పడిందన్నారు. అన్ని దేశాలలో వారి మాతృభాష ఉంటుందన్నారు. కానీ మనదేశంలో మాత్రంమాతృభాషకంటే ఇతరభాషలు ప్రాచుర్యంలోకి వచ్చాయన్నారు. కానీ రానున్న కాలంలో మాతృభాషలోనే పూర్తివిద్యా బోధనలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మీరు ఉన్నత స్థాయిలోకి ఎదిగి నా కూడా మాతృభాషను మరువకూడదన్నారు. పిజి కళాశాల ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం దాటి బయటి ప్రపంచానికి వెళ్తే పోటీ తత్వం చాలా ఉందన్నారు. అలాగే విద్యార్థులు మంచి కమిట్‌మెంట్‌తో చదవాలన్నారు. అలా చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని చేదిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సెల్ఫ్ కాన్ఫిడెంట్‌తో ముందుకు సాగాలన్నారు. ప్రతిదీ నావల్ల కాదు నేను చేయలేను అనే దానిని పక్కనపెట్టి నేను సాధిస్తా అనే ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు.పిజి తెలుగు చేసిన వారికి బయట ప్రపంచంలో అనేక సదుపాయాలు కలిగిఉన్నాయన్నారు.తమ విద్యార్థులు ఉన్నత స్థాయి లో ఉన్నప్పుడే మాకు ఇచ్చే గురుదక్షిణమని విద్యార్థులకు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులను ఎన్నడూ మరువకూడదన్నారు. సమయాన్ని వృథా చేయకుండా చాలా కష్టపడి మాకంటే ఉన్నతమైన ఉద్యోగాలలో మీరు ఉంటే మాకు పట్టలేనంత ఆనందం కలుగుతుందన్నారు.అనంతరంఎంకం విభాగపు అధిపతి అనురాధరెడ్డి మాట్లాడుతూ తమ కూతుర్లను వివాహం చేసి పంపించే సమయంలో ఉన్నబాధ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెళ తుంటే అంతకంటే ఎక్కువ బాధ ఉందన్నారు. బయటి ప్రపంచానికి వెళ్లి సమయాన్ని వృథా చేయకుండామంచిగా చదువుకుని ఉన్నతశిఖరాలకు వెళ్లాలన్నారు. తెలుగుశాఖ విభాగపు అధినేతి మన్నెమోని కృష్ణయ్య మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరవిద్యార్థులనుభవిష్యత్తు శిక్షణకొరకు బాధపెట్టా నన్నారు. విశ్వవిద్యాలయం వదిలితే ఏం చేయాలో అర్థం కాదని ఇప్పటి నుంచే సక్రమంగాసమయాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.మీరం దరూ సక్రమంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్దేశంతో మిమ్ములను ఇబ్బం దులకు గురి చేశానన్నారు.మాకంటేఉన్నత స్థాయిలోఉంటేనే మాకు సంతోషం అన్నారు. తెలుగుశాఖ అధ్యాపకులు రవిందర్‌గౌడ్, తిరుపతయ్య, రాఘవేంద్రరావు, తెలుగుశాఖ మొదటిద్వితీయ సంవత్సర విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.